DD9 వాస్తవాలు పలుకు
వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 28-05-2026

## ఎన్టిఆర్ కు ఖనిలో ఘనంగా నివాళి

- బార్డర్లో సైనికుల వలె మండుటెండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులను కొనియాడిన తెలుగు తమ్ముళ్లు.
- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఖనిలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు.

2






# రహదారి నిర్మించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

- ఎన్ హెచ్ -163 దిగ్బంధించి నిరసన తెలిపిన నాయకులు
- చెరుకూరు-ధర్మారం రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్
- ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఆందోళనలు చేస్తాం
- పెనుమళ్ల రామకృష్ణారెడ్డి

మండల పరిధిలోని చెరుకూరు నుంచి ధర్మారం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ రాస్తారోకో కార్యక్రమం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమళ్ల రామకృష్ణారెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ఎన్ హెచ్ -163 రహదారిని దిగ్బంధించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చెరుకూరు-ధర్మారం రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులు, రైతులు, గర్భిణీలు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఈ రహదారి సమస్యతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

3



వాజేడు,మే 27,(డిడి9 వార్త):

## అధ్వానంగా 'భద్రాచలం-చర్ల' జాతీయ రహదారి



- మరమ్మతులు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన
- గుంతలమయమైన రోడ్డుతో, ప్రజలు యాత్రికుల అవస్థలు

3

## గోదావరి కరకట్టకు మరమ్మతులు చేపట్టండి

- వర్షా కాలం ముందే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాల
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐఎంఎల్ మాస్ లైన్ నేతలు

4



# ఎన్టిఆర్ కు ఖనిలో ఘనంగా నివాళి

- **బార్డర్లో సైనికుల వలె మండుటెండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులను కొనియాడిన తెలుగు తమ్ముళ్లు.**
- **ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఖనిలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు.**



**డిడి9వార్త / రామగుండం మే 28:**

రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీనగర్ లో ఉన్నటువంటి సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహానాడు పండగ జరుపుకోవడం జరిగింది. ఈరోజు డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి జండా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా బార్డర్లో సైనికులు ఎలాగో మన పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చేసేటటువంటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారికి మజ్జిగ తాగునీరు బాటిల్స్ అందజేయటం జరిగింది. ఈ రోజు ఈ మహా పండగ సందర్భముగా కార్యాలయము ఎదుట ప్రజలకు ఎండాకాలం గనక సల్ల పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు డాక్టర్ ఎన్టీ రామారావు తొమ్మిది నెలల్లోనే అధికారం తీసుకొచ్చిన టువంటి పెద్ద గొప్ప నాయకుడు వారి సేవలకు ప్రతి ఒక్కరూ వారిని స్మరించుకోవాలని తెలుగుదేశం పార్టీ పక్షాన పిలుపునిస్తున్నాము. అదేవిధంగా డాక్టర్ నందమూరి తారక రామారావు ఆడపడుచులకు తల్లిదండ్రుల ఆస్తులు సమాన హక్కుని కల్పించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుజస్కందాలపై ఉంచుకొని ఈ రోజున వారు పార్టీని నడుపుతున్నారు. ఈరోజు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్క పార్లమెంట్ నియోజకవర్గం జరుపుకోవటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కె. నిమ్మకాయలు ఏదుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి పెగడపల్లి రాజనర్సు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బేక్కం వీరేందర్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, నారెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, కూసి నర్మదా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, మాటేటి లక్ష్మి టి ఎన్ టి యూ సి, రాష్ట్ర అధ్యక్షురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, రామగిరి రాజేశ్వరి ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి, సుందిళ్ల స్వామి ఎస్సీ సెల్ మాజీ టౌన్ కార్యదర్శి, కామెర రాజబాబు కార్పొరేషన్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఇందారపు రాజబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు. మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులపై అన్యాయం ఆపాలి

- **జీవో ఎంఎస్ నెంబర్–7 రద్దు చేయాలి**
- **తాడికొండ విక్రమ్ గౌడ్**



**హైదరాబాద్, మే 27 (డిడి9 వార్త):**

బీసీ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న జీవో ఎంఎస్ నెంబర్-7ను వెంటనే రద్దు చేసి, ఇంజనీరింగ్ విద్యలో అమలు చేస్తున్న 10,000 ర్యాంకు నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాడికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2008లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందారని గుర్తుచేశారు. అయితే అనంతరం వచ్చిన ప్రభుత్వాలు కేవలం బీసీ విద్యార్థులకే 10,000 ర్యాంకు నిబంధన విధించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నిబంధన కారణంగా వేలాది మంది బీసీ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 10,000 ర్యాంకు నిబంధనను వెంటనే రద్దు చేయాలని కోరారు.

అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానం వల్ల కళాశాలలు ముందుగానే పూర్తి ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిల కారణంగా అనేక కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడం, హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధించడం జరుగుతోందని ఆరోపించారు.

ప్రైవేటు యూనివర్సిటీల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక న్యాయం పరిరక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ప్రైవేటు యూనివర్సిటీల్లో కూడా రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ ప్రెసిడెంట్ వేముల రామకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జనరల్ సెక్రెటరీ నాగరాజు గౌడ్, బీసీ రక్షక దళ్ చైర్మన్ ఉదయ్ నేత, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ మేరు, సురేందర్ ముదిరాజ్ తదితర బీసీ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట పద్మశాలి సంఘానికి నూతన కమిటీ

- **మండల అధ్యక్షుడిగా మాటేటి నాగేశ్వరరావు.**

**గోవిందరావుపేట, మే 27 (డి డి 9 వార్త)**

మండల కేంద్రంలోని పిఎస్ఆర్ గార్డెన్లో బుధవారం గోవిందరావుపేట మండల పద్మశాలి సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్ప అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వేణుగోపాలస్వామి, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు డిపి జనార్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమాజ ఐక్యత, సంఘ బలోపేతం, యువత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం నాయకుల ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

మండల అధ్యక్షుడిగా మాటేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పొన్న నాగేశ్వరరావు, మండల సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఆముదాల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా తుమ్మ విష్ణు, కోశాధికారిగా వలుపదాసు రవిశంకర్ ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు జిల్లా నాయకులు అభినందనలు తెలియజేసి, సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. సమావేశంలో మండలానికి చెందిన పద్మశాలి సంఘ సభ్యులు, యువ నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# మహిళా వారోత్సవాలకు చల్వాయి సిద్ధం

- **మంత్రి సీతక్క రాకతో కాంగ్రెస్ మహిళా శక్తికి కొత్త ఊపు**
- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: మద్దాలి నాగమణి**



**గోవిందరావుపేట, మే 27(డి డి 9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల కార్యక్రమానికి గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం వేదికగా మారనుంది. ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి పిలుపునిచ్చారు.

మే 28 గురువారం(నేడు) మధ్యాహ్నం 2 గంటలకు చల్వాయి గ్రామంలోని లక్ష్మవరం సరస్సుకు వెళ్లే రహదారిలో ఉన్న శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో మహిళా వారోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

అలాగే ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ తదితరులు పాల్గొననున్నారు.

ములుగు జిల్లాలోని అన్ని మండలాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, గ్రామ స్థాయి మహిళా నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దాలి నాగమణి కోరారు. మహిళల అభివృద్ధి, సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ వారోత్సవాలు చాటి చెప్పనున్నాయని పేర్కొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

**భద్రాచలం మే 27 డిడి9 వార్త**



భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# స్వామి వివేక్ పటేల్ ను పరామర్శించిన ఎంపీ రవి చంద్ర

**డిడి9వార్త / పెద్దపల్లి మే 29:**

రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి చికిత్స పొందుతున్న ఆకుల స్వామి వివేక్ పటేల్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్వామి వివేక్ పటేల్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ రవి చంద్ర మాట్లాడుతూ, సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకులు ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఆకుల స్వామి వివేక్ పటేల్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.





# రెడ్డిపాలెం గ్రామానికి చెందిన యక్కంటి మంగమ్మకు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు.మే 27**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన యక్కంటి మంగమ్మ (భర్త: యక్కంటి అల్లూరి రెడ్డి) కు వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల విలువ గల ఎల్ఓసీ (Letter of Credit) ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వ సహాయ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భర్త అల్లూరి రెడ్డి, నాగేశ్వర రెడ్డి కొడుకు, సందా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా 'భద్రాచలం-చర్ల' జాతీయ రహదారి

- **మరమ్మతులు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**
- **గుంతలమయమైన రోడ్డుతో , ప్రజలు యాత్రికుల అవస్థలు**

**భద్రాచలం, మే 27 డిడి9 వార్త**

భద్రాచలంలో బుధవారం పలు చోట్ల జాతీయ రహదారి ధ్వంసమై ఇబ్బందులకు గురవుతున్న చర్ల రోడ్డును తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ చర్ల వెంకటాపురం మండలాల నుండి వచ్చే ఇసుక లారీలతో భద్రాచలం నుండి వెంకటాపురం వరకు జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోతుందని అన్నారు. ప్రధానంగా భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి నన్నపనేని మోహన్ హైస్కూల్ వరకు తారుతో పోసిన జాతీయ రహదారి విధ్వంసం గా మారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు పర్ణశాలకు వెళ్లాలంటే చుక్కలు కనబడుతున్నాయని ఒక్కసారి ఈ రహదారిపై ప్రయాణించిన యాత్రికులు మరోసారి భద్రాచలం పేరు ఎత్తితేనే భయపడిపోయే పరిస్థితులు వచ్చాయని అన్నారు. జాతీయ రహదారుల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.**

**మణుగూరు.మే 27**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ గ్రామంలో బుధవారం నాడు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కొల్లిపాక రమాదేవి గృహ ప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు MPO వెంకటేశ్వర్లు, హౌసింగ్ అధికారులు, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పలసింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, లంక మల్లారం



సర్పంచ్ పూనం రమేష్, వార్డు సభ్యులు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, భద్రాద్రి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివ సైదులు, 14వ వార్డ్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు సతీష్, తాతా ప్రసాద్, గణేష్ రెడ్డి, కొర్లకుంట అప్పారావు, జీవి, దొడ్డపనేని మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచన..**

**మణుగూరు.మే 27**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు గాను మొత్తం ₹23,25,668 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వి



నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, డి టి రామారావు, ఆర్ ఐ గోపి, మరియు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# రహదారి నిర్మించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

- **ఎన్ హెచ్ -163 దిగ్బంధించి నిరసన తెలిపిన నాయకులు**
- **చెరుకూరు-ధర్మారం రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్**
- **ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఆందోళనలు చేస్తాం**
- **పెనుమల్లు రామకృష్ణారెడ్డి**

**వాజేడు,మే 27,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని చెరుకూరు నుంచి ధర్మారం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ రాస్తారోకో కార్యక్రమం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ఎన్ హెచ్ 163 రహదారిని దిగ్బంధించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చెరుకూరుధర్మారం రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులు, రైతులు, గర్భిణీలు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఈ రహదారి సమస్యతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అయితే రాస్తారోకో కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు



అధికార యంత్రాంగం, పాలకపక్షం పోలీసులను పంపించిందని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబమూర్తి, చింతూరు అయ్యవారిపేట సర్పంచ్ మడకం బెనిని, తెల్లం సుమంజలి, మాజీ ఎంపీపీ గొంది స్వరూప, చింతూరు మాజీ సర్పంచ్ తెల్లం బుల్లేశ్వరరావు, BRS నాయకులు పాయంజానికి రమణ, బొల్లె సూర్యం, అల్లి సూరిబాబు, సొనప మహేష్, కొత్తగట్టు శ్రీను, టిఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శి బొల్లె ఆదినారాయణ, గరా తిరుపతి, లొట్టపిట్టల రాంబాబు, జజ్జరి సత్యనారాయణ, బీరేబోయిన ఆదినారాయణ, బొల్లే శేషు, మెట్టుపల్లి గోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లీగల్ అడ్వైజర్ గా నియమితులైన జి కె సంపత్ కుమార్..

- **శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి..**




**మణుగూరు.మే 27 (డి డి 9వార్త)**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టి బి జి కె యస్) లీగల్ అడ్వైజర్‌గా కొత్తగూడెం ఏరియాకు చెందిన గండూరి (జి కె) సంపత్ కుమార్ నియామకం యూనియన్ బలోపేతంతో పాటు కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ,కేంద్ర నాయకత్వ సమక్షంలో టిబిజికెయస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ జి కె సంపత్ కుమార్‌ను లీగల్ అడ్వైజర్‌గా నియమిస్తూ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ,నాయకులు సంపత్ కుమార్‌ను తెలంగాణ భవన్ లో శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో ఇంటర్నల్ పోస్టు ద్వారా ఉద్యోగంలో చేరి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ హోదాలో సుమారు 25 సంవత్సరాలకు పైగా కార్మిక వర్గానికి నిస్వార్థ సేవలు అందించిన జి కె సంపత్ కుమార్‌కు కార్మిక సమస్యలపై విశేష అవగాహన ఉందని నాగెల్లి పేర్కొన్నారు. ఆయన అనుభవం, న్యాయ పరిజ్ఞానం యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లీగల్ అడ్వైజర్ ను నియామకం చేపట్టినందుకు గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ కు, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డికి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ కు మరియు కేంద్ర నాయకత్వం కు మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు,మస్తాన్, జంగం రాజ్ కుమార్, పి కె నాగరాజు, మురళీ కృష్ణ పాల్గొన్నారు.





# దమ్మపేట మండలం లో పలు కార్యక్రమాలు లో పాల్గొన్నా జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం..

- **నూతన ఎస్సై రాజేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సోయం..**
- **శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని ఫ్రెండ్లీ పోలీసుల ఉండాలని ఆయన కోరారు..**

**అశ్వరావుపేట:మే 27(డి డి 9 వార్త)**

దమ్మపేట మండలం దమ్మపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ) గా భాధ్యాతలు స్వీకరించిన రాజేష్ కుమార్ గారిని పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకం గా కలిసి శాలువ కప్పి సత్కారించి,శుభాకాంక్షలు తెలియాజెసిన బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు సోయం వీరభద్రం.ఈ సంధర్భంగ సోయం వీరభద్రం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో ఉన్నా దమ్మపేట మండలం లో పోలీస్ స్టేషన్ లో అనేక రకాల సమస్యలు మీ దృష్టికి వస్తాయి వాటినీ సత్వరంగా పరిష్కారించి భాద్యులకు న్యాయం చేయాలని,అధే విధముగా దమ్మపేట మండలం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం లో ఉన్నంధున శాంతిభద్రతల విషయం లో కీలక భూమిక పోషించాలి అని సోయం వీరభద్రం అన్నారు. నల్లకుంట గ్రామం లో మాజీ MPTC వూకే చందర్ రావు కుమారి దంపతుల కుమారుడు మేటి రాజు జీవనకుమారి ల పరిశుద్ధ వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి,వివాహ శుభాకాంక్షలు తెలియాజేసానుమండలం లో మొండివర్రె (గ్రామం) లో సోరకాయల. రమేష్ గారి దశదినకర్మలకు హాజరు అయ్యి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమం లో కొమ్ముగుడెం సర్పంచ్ సోయం సత్యవతి సత్యనారాయణ,సోయం వెంకన్నబాబు ,వూకే నరసింహారావు వాడే వెంకటేష్,సోరకాయల రాంబాబు తధితరులు పాల్గొన్నారు

# జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

- **పదో తరగతి విద్యార్థుల సన్మాన సభలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రరాహుల్**



**భద్రాచలం, మే 27 డిడి9 వార్త**

మనం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతస్థానంకు ఎదిగి మనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అన్నారు. బుధ వారం ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు చదివి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలు పిల్లల తల్లి దండ్రుల సమక్షంలో అందించారు. అనంతరం పీవో రాల్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల ల్లో చదివిన విద్యార్థినీ విద్యార్థులు సాధించిన మార్కులు సాధించి రాష్ట్రంలోనే మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినంత మాత్రాన ఇంతటితో

మీ జైత్రయాత్ర ఆపకూడదని, రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కులతో ఎంసెట్, నీట్, జేఈఈ , ఇతర గ్రూప్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపిసి చదివిన పిల్లలు బీటెక్, ఎంబీబీఎస్ కోర్సులు చేయడానికి ఉపకరిస్తాయని, సిఇసి, హెచ్ఈసి చదివిన పిల్లలు గ్రూప్స కాంపిటేటివ్ సిద్ధమయ్యే వారికి, సివిల్స్ ఎంట్రెన్స్ రాసేవారికి దాదాపు 50 శాతం ప్రశ్నలు ఈ కోర్సులు చదివిన వారికి తప్పకుండా వస్తాయని తెలిపారు. 550 మార్కులకు పైగా సాధించిన వారితో పాటు జేఈఈ మెయిన్స్‌లో విజయం సాధించిన ఐదుగురు, ఎఫ్‌సెట్‌లో ఇంజనీరింగు సీట్లు సాధించిన నలుగురిని ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేవారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , ఆర్సీవో గురుకులం అరుణకుమారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి, ఏసిఎంఓలు రమేష్, రాములు, ఏ టి డి ఓ చంద్రమోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాల రావు, ప్రిన్సిపాల్స్ , హెచ్ఎంలు పాల్గొన్నారు.

# రేపు జిల్లాలో పర్యటించనున్న హౌజింగ్ కార్పోరేషన్ ఎండీ

**భద్రాచలం , మే 27 , డిడి9 వార్త**



రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. తొలుత భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం సారపాక, మణుగూరు, అశ్వాపురం, పాల్వంచ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించడంతో పాటు కలెక్టర్‌తో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షించనున్నారు.



# రాష్ట్ర డీజీపీని కలిసిన బుడగం శ్రీనివాస్

**భద్రాచలం , మే 27 డిడి9 వార్త**

రాష్ట్ర పెరిక కార్పోరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లో

డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్‌కు పుష్పగుచ్ఛం అందజేసారు. అలాగే బుడగం శ్రీనివాస్కు రాష్ట్ర పెరిక కార్పోరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైనందుకు సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు.

# గోదావరి కరకట్టకు మరమ్మతులు చేపట్టండి

- **వర్షా కాలం ముందే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాల**
- **ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐఎంఎల్ మాస్ లైన్ నేతలు**



**భద్రాచలం, మే 27 డిడి9 వార్త**

గోదావరి నదికి త్వరలో రానున్న వరదల నుంచి భద్రాచలం ప్రజలను కాపాడేందుకు, కరకట్ట పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆంధ్రాతెలంగాణ సరిహద్దులో కూలిపోయిన కరకట్ట గోడను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ.. జూన్ నెల నుంచే వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉందని, వర్షా కాలం ముగిసేలోపు కరకట్ట మరమ్మతులు పూర్తి చేయాలని పట్టుబట్టారు. గత ఏడాది కాలం క్రితమే కరకట్టపై గోడ పడిపోయినా, ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని మండిపడ్డారు.

ప్రజలు ఎంతో కాలంగా కోరుతున్న కరకట్ట లీకేజీలు, పగుళ్లు, స్లూయిజుల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని, ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దాసరి సాయి అన్న, మునిగేలా శివ ప్రశాంత్, బొర్రా శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీ రిజర్వేషన్ అమలుకు 50 సంవత్సరాలు.. మహాసభ ఏర్పాట్లపై కీలక సమావేశం

**జనగామ మే 27(డిడి 9 వార్త ) బ్యూరో**

ఎస్టీ రిజర్వేషన్ అమలుకు 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 18న నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతతో విస్తృత సమావేశం నిర్వహించారు. మహాసభను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జనగామ జిల్లా ఇన్చార్జి కొర్ర రాజేందర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత B. R. Ambedkar ఆశయాల మేరకు గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ఎస్టీ రిజర్వేషన్లు కల్పించబడినట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ద్వారా గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ప్రత్యేక అవకాశాలు లభించాయని పేర్కొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ల సాధనలో జాతి పెద్దలు, ఉద్యమకారులు చేసిన పోరాటాలు మరువలేనివని, గత 50 సంవత్సరాలుగా రిజర్వేషన్లు గిరిజన సమాజ అభివృద్ధికి దోహదపడ్డాయని అన్నారు. ఇంకా గిరిజన ప్రాంతాల్లో సమస్యలు కొనసాగుతున్న నేపథ్యంలో హక్కుల పరిరక్షణ కోసం గిరిజనులు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

జూన్ 18న రఘునాథపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న మహాసభకు తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బిక్షపతి నాయక్, జిల్లా నాయకులు గుగులోతు కొమురెల్లి నాయక్, మండల నాయకులు గుగులోతు శ్రీను నాయక్, ధరావత్ దేవస్వామి నాయక్, ఈర్య నాయక్, కొర్ర సోమన్న నాయక్, కొర్ర సుందర్ నాయక్, గుగులోతు భజన్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన డ్రైవర్‌పై వేటు సరికాదు

- ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌కు అండగా కట్కూరి సందీప్
- వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

**పెద్దపల్లి బ్యూరో, మే 27 (డిడి9 వార్త):**

ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కట్కూరి సందీప్ అన్నారు.

మంగళవారం డ్రైవర్ అశోక్‌ను కలిసి ఆయన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి సామాన్యుడికి ఉందని పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై వేటు వేయడం, ఇబ్బందులకు గురిచేయడం సరికాదని మండిపడ్డారు.



డ్రైవర్ అశోక్‌ను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో యువతకు న్యాయం జరిగే రోజులు రావాలని, ఉద్యోగులను వేధించే విధానాలను ఆపాలని అన్నారు.

అశోక్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలే కేంద్రంగా... పారదర్శకతే ధ్యేయంగా సాగిన ప్రజా పాలన
## ప్రగతి ప్రణాళిక సమీక్షా సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే జారె...

- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులకు పలు సూచనలు తెలియజేసిన ఎమ్మెల్యే జారె..
- అవినీతి రహిత పాలన అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం స్పష్టం చేశారు.



**అశ్వరావుపేట:మే27 (డిడి9 వార్త)**

దమ్మపేట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు జారే ఆదినారాయణ

ఈ సమావేశంలో మండల పరిధిలోని గౌరవ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శి,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిపాలనను సామాన్య ప్రజల చెంతకు చేర్చి, పారదర్శకమైన మరియు అవినీతి రహితమైన పాలన అందించడమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల నిర్వహణ, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని అధికారులను గట్టిగా హెచ్చరించారు,ఈ సమావేశంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "అభయహస్తం 6 గ్యారంటీల" పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న 'మహాలక్ష్మి పథకం' ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అలాగే 'గృహ జ్యోతి' కింద పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు తీరును మండలంలో సమీక్షించారు. వీటితో పాటు సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించే 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం, వృద్ధులు మరియు వికలాంగులకు పింఛన్లు పెంచే 'చేయూత', రైతులకు పెట్టుబడి సాయం అందించే 'రైతు భరోసా' వంటి ప్రతిష్ఠాత్మక హామీల దరఖాస్తుల క్రోడీకరణను పరిశీలించారు. దళారీల ప్రమేయం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలన ద్వారా ఈ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చూడాలని, దమ్మపేట మండలాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించడమే ఈ సమీక్షా సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు అధికారులకు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రెడ్డి ,ఎంఈఓ జగపతి రావు, సీడీపీవో హేమ సత్య మేడం , డాక్టర్ ఎస్కే షఫీక్ అహ్మద్ , హౌసింగ్ ఏఈ రాము, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలపై 'ఫోటో' భారం.. నిబంధనలు మార్చాలి

- జిల్లా అధికారులను డిమాండ్ చేసిన వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గడ్డం స్వామి



**భద్రాచలం, మే 27 , డిడి9 వార్త**

ఉపాధి హామీ పథకంలో కార్మికులపై రుద్దుతున్న అశాస్త్రీయ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బుధవారం భద్రాచలం పంచాయతీ పరిధిలోని మనుబోతుల చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

వృథా అవుతున్న పని గంటలు

ప్రస్తుతం అమలు చేస్తున్న 'రెండుసార్లు ఫోటోలు తీసే' విధానం కూలీలకు శాపంగా మారిందని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పని ప్రారంభానికి ముందు ఒకసారి, పని పూర్తయిన తర్వాత మరోసారి ఫోటోలు తీయాలనే నిబంధన వల్ల సమయం వృథా అవుతోందని కూలీలు ఆయన దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా, పని ప్రదేశంలో కాకుండా ఐటీడీఏలోని ఉపాధి కార్యాలయానికి వెళ్లి ఫోటోలు దిగాల్సి రావడం వల్ల, ఆ ప్రయాణానికే ఎక్కువ సమయం పడుతోందని, దీనివల్ల పని చేయడానికి తగినంత సమయం దొరకడం లేదని కార్మికులు వాపోయారు.

సౌకర్యాలు కల్పించాలి

పని ప్రదేశంలోనే ఫోటోలు తీసే వెసులుబాటు కల్పించాలని, అలాగే పని ప్రదేశం వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని స్వామి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కూలీలకు ఆసరాగా ఉండాలి కానీ, ఇలాంటి నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సౌభాగ్యం, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## వి ఓ ఏ లు చేస్తున్న నిరాహారదీక్షలకు మద్దతు తెలిపిన మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

- వారి న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్..

**మణుగూరు.మే 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎంపిడిఓ కార్యాలయం ముందు తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం నెరవేర్చాలంటూ నిరాహారదీక్షలు చేస్తున్న వి వో ఏ ల దీక్షా శిబిరాన్ని బుధవారం నాడు మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,PACS చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, టౌన్ మాజీ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్ తదితరులు సందర్శించి వారి దీక్షకు సంఘీభావాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంలో కేసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు VOA లకు ఏదైతే ఐదు వేల రూపాయలు జీతం పెంచారో, అదే జీతాలతో ఇప్పుడున్న ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేపిస్తుందని అన్నారు. ఈరోజు చూసుకున్నట్లయితే దైనందిన జీవితంలో ప్రతి వస్తువు రేటు పెరిగిందని, పాత జీతాలతో జీవితం గడపాలంటే సాధ్యం కాదని, అలాగే ఒంటెద్దు పోకడలు పోతే ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి రానున్న రోజుల్లో సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.VOA లకు 20 లక్షల రూపాయల ప్రమాద బీమా,10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా,26 వేల రూపాయలు వేతనం,మరియు వివోఏ లను సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, సి సి లుగా ప్రమోషన్ కల్పించాలని, గ్రేడింగ్ పద్ధతి నిలిపివేయాలని, జీఓ 58 ని సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వారు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారికి తమ సంపూర్ణ మద్దతు తెలియచేశారు. కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్,దమ్మక్కపేట సర్పంచ్ మడి స్వరూప, సమితి సింగారం వార్డు సభ్యులు షేక్ కరిష్మా,నాగేంద్రబాబు, శారద, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమాల రాంబాబు, వద్లూరి రాంబాబు,మండారి సతీష్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# అటవీ, రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు.మే 27 (డి డి 9వార్త)**

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ), భద్రాచలం నిర్వహించిన అటవీ & రెవెన్యూ సమస్యల సమగ్ర సమీక్ష సమావేశం లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించబడింది.

సమావేశంలో ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన భూ హక్కుల సమస్యలు, పోడు భూముల అంశాలు, సాగుభూముల పట్టాలు, అటవీ భూముల పరిరక్షణ, రెవెన్యూ రికార్డుల సవరణ, భూ వివాదాలు మరియు గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.గిరిజన ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. ప్రజలకు న్యాయం జరిగే విధంగా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అదేవిధంగా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు మరియు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో రాహుల్, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తొగ్గుడెం గ్రామానికి చెందిన 12 మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు పంపిణీ

- **హక్కు పత్రాలను అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ రాహుల్.**



**మణుగూరు.మే 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, తొగ్గుడెం గ్రామ పంచాయతీకి చెందిన 12 మంది పోడు రైతులకు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో బుధవారం నాడు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.

గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కులు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. గిరిజన రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేయడంతో తొగ్గుడెం గ్రామానికి చెందిన 12 మంది పోడు రైతులకు భూమి హక్కులు లభించాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గిరిజన రైతులకు భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు రావడం గిరిజన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారుతుందని పేర్కొన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు.

అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, గృహ నిర్మాణం మరియు సాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గిరిజన ప్రజల జీవనోపాధి మెరుగుపడేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్, హెచ్‌డీ ఎఫ్‌వో, ఐటిడిఏ పీవో రాహుల్, తొగ్గుడెం సర్పంచ్ మడకం కృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, పోడు పట్టాదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షా లతో రైతులకు తీవ్ర నష్టం

- **తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలి : ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ మే27(డిడి9వార్త)బ్యూరో**

జనగామ నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉంచిన ధాన్యం, మక్కలు అకాల వర్షాలతో పూర్తిగా తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించిన సమయంలో బస్తాల కొరత, ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం, కూలీల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్లు, గోనె సంచులు, రవాణా సౌకర్యాలు వంటి కనీస వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజను తేమ శాతంతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యం పేరుతో రైతుల నుంచి అధికంగా తరుగు తీస్తున్నారని ఆరోపిస్తూ, ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.



రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# పోక్సో కేసులో దోషికి 20 ఏళ్ల జైలు

- **రాజేంద్రనగర్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు**
- **బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం, నిందితుడికి జరిమానా**



**రాజేంద్రనగర్ మే 27 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సంచలన పోక్సో కేసులో కోర్టు కఠిన తీర్పు వెలువరించింది. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఆటో డ్రైవర్ సయ్యద్ యూసుఫ్‌ను దోషిగా తేల్చిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది.2020లో నమోదైన క్రైమ్ నెంబర్ 1760/2020 కేసును రాజేంద్రనగర్ పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేశారు. విచారణలో నిందితుడు బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు అభియోగాలు రుజువయ్యాయి.

సాక్ష్యాధారాలు,వైద్య నివేదికలు,బాధితురాలి వాంగ్మూలాన్ని పరిశీలించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది.అదేవిధంగా బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి అశోక్ చక్రవర్తి ఆధ్వర్యంలో పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి కోర్టులో బలమైన వాదనలు వినిపించారు.చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్న సందేశాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసిందని పోలీసు అధికారులు తెలిపారు.



# చిన్నారి గుండె రంధ్రానికి కోత లేని చికిత్స

- **ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే నాలుగేళ్ల బాలుడికి పునర్జన్మ**
- **మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల అరుదైన ఘనత**

**రాజేంద్రనగర్, మే 27 డిడి 9 వార్త**

పుట్టుకతోనే గుండెలో రంధ్రంతో బాధపడుతున్న నాలుగేళ్ల చిన్నారికి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే విజయవంతంగా చికిత్స పూర్తి చేశారు.అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ (కోత లేని)విధానం ద్వారా చిన్నారి గుండె రంధ్రాన్ని మూసివేసి సరికొత్త జీవితాన్ని అందించారు.మాస్టర్ వియాన్ పూజారి (4) అనే బాలుడు కేవలం 11 కిలోల బరువుతో తరచూ ఛాతీ ఇన్ఫెక్షన్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,ఎదుగుదల లోపాలు వంటి సమస్యలతో ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ గుప్తా,గుండె పైభాగంలోని రెండు గదుల మధ్య రంధ్రం ఏర్పడే "ఏట్రియల్ సెప్టల్ డిఫెక్ట్" సమస్యగా దీనిని గుర్తించారు. చిన్నారి వయస్సు,తక్కువ బరువు దృష్ట్యా సంప్రదాయ శస్త్ర చికిత్సకు బదులుగా వైద్యులు "ట్రాన్స్‌క్యాథెటర్ డివైస్ క్లోజర్"విధానాన్ని ఎంపిక చేశారు. రక్తనాళంలో కేవలం ఒక చిన్న సూదిపోటు పరిమాణంలో రంధ్రం చేసి, దాని ద్వారా క్యాథెటర్‌ను గుండె వరకు పంపి ,ప్రత్యేక డివైస్ సహాయంతో రంధ్రాన్ని విజయవంతంగా మూసివేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అమోల్ గుప్తా మాట్లాడుతూ..కోత లేని చికిత్స కావడం వల్లే చిన్నారి చాలా వేగంగా కోలుకుని,ఒకే రోజులో సాధారణ స్థితికి వచ్చాడన్నారు. ఇలాంటి గుండె సమస్యలను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించడం ఎంతో కీలకమని ఆయన సూచించారు.చిన్నారి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యాడని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ స్వరూప్,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ ఇతర వైద్యులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు అడ్వాన్స్‌డ్ ఎక్సెల్ శిక్షణ

- ఈడీసీ రామగుండంలో మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమం
- డేటా విశ్లేషణ, డాష్‌బోర్డ్ డిజైనింగ్‌పై అవగాహన

**పెద్దపల్లి బ్యూరో, మే 27 (డిడి9 వార్త):**

ఎన్‌టీపీసీ రామగుండం ఈడీసీ ఆధ్వర్యంలో వివిధ విభాగాల ఉద్యోగుల కోసం అడ్వాన్స్‌డ్ ఎక్సెల్‌పై మూడు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మే 27 నుంచి 29 వరకు జరుగుతున్న ఈ శిక్షణలో 40 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారు.

ఈ కార్యక్రమానికి విశాఖపట్నానికి చెందిన శ్రీ కిరణ్ బాబు వెల్నాటి శిక్షణ అందిస్తున్నారు. ఆయన ఎస్ ఆర్ కె సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ అండ్ వైజాగ్ స్కిల్ హబ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.

ఉద్యోగుల రోజువారీ పనుల్లో డేటాను సమర్థవంతంగా నిర్వహించడం, విశ్లేషించడం, నివేదికలు రూపొందించడం వంటి అంశాల్లో నైపుణ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

శిక్షణలో భాగంగా అడ్వాన్స్‌డ్ ఎక్సెల్ ఫీచర్లు, ఎం ఎస్ ఆఫీస్ 2021లో ప్రవేశపెట్టిన డైనమిక్ అరే ఫంక్షన్లు, స్లైసర్స్, టైమ్‌లైన్స్‌తో ఇంటరాక్టివ్ డాష్‌బోర్డుల తయారీ, మల్టిపుల్ డేటా సోర్స్‌ల నిర్వహణ, పవర్ క్వెరీ ఎడిటర్ ద్వారా ఆటోమేషన్ వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తున్నారు.

సాంకేతిక ఆధారిత శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి ఎన్‌టీపీసీ రామగుండం ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు.



# సింగరేణి సెక్యూరిటీ గార్డులకు ఖాకీ డ్రెస్ కావాలి!

- ప్రైవేట్ గార్డుల ఆవేదన
- చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఐఎఫ్‌టీయూ మెమోరాండం


**పెద్దపల్లి బ్యూరో, మే 27 (డిడి9 వార్త):**

భూపాలపల్లిలో పనిచేస్తున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్సీసీడబ్ల్యూఐఎఫ్టియు ఆధ్వర్యంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎన్. బాలరాజుకు మెమోరాండం అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ..., టెండర్ మారినప్పుడల్లా కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా వేర్వేరు రంగుల యూనిఫామ్‌లు ఇస్తుండటంతో గార్డుల గౌరవం దెబ్బతింటోందన్నారు. మైన్స్ వద్ద దొంగలు కూడా "ప్రైవేట్ గార్డులతో ఏమవుతుంది" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి అన్ని ఏరియాల ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డి. బ్రహ్మానందం, ఎన్. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షా సమావేశం

# నిర్వహించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**డిడి9వార్త / పెద్దపల్లి మే 29:**



పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మరియు రైస్ మిల్లర్లతో, లారీ అసోసియేషన్ వారితో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లు 80 శాతం వరకు పూర్తయిందని మిగిలిన కొనుగోళ్లు పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దానికి అనుగుణంగా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అదేవిధంగా ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లర్లు వేగం పెంచాలని రైస్ మిల్లర్లను కోరడం జరిగిందని అన్నారు. ధాన్యం వర్షాల ద్వారా తడిచిన, రంగు మారిన కొనుగోలు చేస్తామని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు సరఫరా చేసే విషయంలో లారీ అసోసియేషన్ వారు సహకరించాలని రైతులను ఎవ్వరూ ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎప్పటికప్పుడూ సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు ఎవ్వరూ ప్రతిపక్షాల కల్లబొల్లి అసత్యపు మాటలను నమ్మవద్దని రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ డి.ఎం శ్రీకాంత్ రెడ్డి,,శ్రీనాథ్ అధికారులు, , రైస్ మిల్లుల యజమానులు, లారీ అసోసియేషన్ వారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్‌లో నీటి కొరత రానివ్వద్దు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- హెచ్‌డబ్ల్యూఎస్‌బీ అధికారులతో ఫోన్‌లో సమీక్ష
- మణికొండ,నెక్నాంపూర్‌లో నీటి సరఫరా సమయం తగ్గించవద్దని ఆదేశం
- స్థానిక నాయకులతో రోడ్ల విస్తరణ,ట్రాఫిక్ సమస్యలపై చర్చ

**రాజేంద్రనగర్ మే 27 డిడి 9 వార్త**



నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజలకు మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటి,బోర్లు ఎండిపోతుండడంతో ఏర్పడిన నీటి ఎద్దడిపై ఆయన జలమండలి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమీక్షించారు. ప్రతి ఇంటికీ సకాలంలో,సరిపడా తాగునీరు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లలో జనాభాకు తగ్గట్టుగా నీటి అవసరాలు పెరుగుతున్నాయని,అక్కడ సరఫరా చేసే నీటి పరిమాణాన్ని గానీ, సమయాన్ని గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించవద్దని స్పష్టం చేశారు.

**రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ సమస్యలపై చర్చ**

మణికొండ,నెక్నాంపూర్ పరిధిలో నివాసాలు,జనాభా నిరంతరం పెరుగుతుండడంతో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు,రోడ్ల విస్తరణపై స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు.ఈ సమావేశంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బుద్దోలు శ్రీరాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్రెడ్డి,ఏర్పుల కుమార్,నాయకులు శ్రవణ్ కుమార్, శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండె ఆగిపోతే 'సీపీఆర్' తో ప్రాణం పోయండి

- మెడికవర్ వైద్యులు
- వేసవి తీవ్రత దృష్ట్యా హీట్ స్ట్రోక్‌పై ప్రజలకు ప్రత్యేక సూచనలు
- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఘనంగా ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం,భారీ వాక్‌థాన్

**రాజేంద్రనగర్ మే 27 డిడి 9 వార్త**

ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం భారీ అవగాహన వాక్‌థాన్ నిర్వహించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ చర్యలైన సీపీఆర్,బేసిక్ లైఫ్ సపోర్ట్,వేసవిలో హీట్ స్ట్రోక్ నివారణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఇదే వేదికపై "మిషన్ మిలియన్ హార్ట్స్" పేరిట ఒక ప్రత్యేక ప్రజా అవగాహన విభాగాన్ని ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా ప్రారంభించింది.

ఉదయం 6:00 గంటలకే ప్రారంభమైన ఈ వాక్‌థాన్‌లో వైద్యులు,నర్సులు, పారామెడికల్ సిబ్బంది,వైద్య విద్యార్థులతో పాటు ఐటీ ఉద్యోగులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ అత్యవసర సమయాల్లో ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో అవగాహన కల్పించారు.

**మొదటి కొన్ని నిమిషాలే కీలకం**

ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ మెడిసిన్,ట్రామా విభాగం హెడ్ డాక్టర్ నయన్ శ్రీరాముల మాట్లాడుతూ.. గుండెపోటు లేదా గుండె ఆగిపోయిన (కార్డియాక్ అరెస్ట్) వంటి అత్యవసర పరిస్థితుల్లో మొదటి కొన్ని నిమిషాలే అత్యంత కీలకమన్నారు.ఆ సమయంలో రోగికి సరైన పద్ధతిలో సీపీఆర్ అందిస్తే బతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే 'మిషన్ మిలియన్ హార్ట్స్' ద్వారా వచ్చే ఏడాది ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం నాటికి 10 లక్షల మంది సాధారణ ప్రజలకు సీపీఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై ఉచిత శిక్షణ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**వడదెబ్బపై అప్రమత్తత అవసరం**

ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) నివారణపై కూడా వైద్య బృందం ప్రజలకు పలు సూచనలు చేసింది.శరీరంలో నీటిశాతం తగ్గకుండా తగినంత ద్రవపదార్థాలు తీసుకోవడం,మధ్యాహ్నం వేళల్లో ఎండలో ఎక్కువసేపు ఉండకపోవడం,వడదెబ్బ ప్రారంభ లక్షణాలను గుర్తించి వెంటనే వైద్య సహాయం పొందడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమాజాన్ని ఎలాంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితులకైనా సిద్ధంగా ఉంచేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆసుపత్రి ప్రతినిధులు పేర్కొన్నారు.





# అమ్మపల్లి ఆలయంలో చోరీ

- తాళాలు పగులగొట్టి హుండీ అపహరణ
- నర్కూడ పరిధిలోని చారిత్రాత్మక దేవాలయంలో అర్ధరాత్రి దొంగతనం
- హుండీ పగులగొట్టి రూ. 5,000/- నగదుతో పరారైన గుర్తుతెలియని దుండగులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు





**రాజేంద్రనగర్ మే 27 డిడి 9 వార్త**

శంషాబాద్ మండల పరిధిలోని ప్రసిద్ధ అమ్మపల్లి ఆలయంలో దొంగతనం జరిగింది.గుర్తుతెలియని దుండగులు ఆలయ తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి, ఒక చిన్న హుండీని ఎత్తుకెళ్లారు. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నర్కూడ గ్రామ పరిధిలోని అమ్మపల్లి ఆలయంలో గత 32 సంవత్సరాలుగా శ్రీ చేగొమ్మ సత్యనారాయణ మూర్తి ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి 07:00 గంటల సమయంలో నిత్య పూజా కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం, ఆయన ఎప్పటిలాగే ఆలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు.బుధవారం ఉదయం 05:00 గంటల ప్రాంతంలో అర్చకుడు సత్యనారాయణ మూర్తి, ఆలయ కాపలాదారుడు రాజు మెండే కలిసి ఆలయానికి వచ్చారు. ప్రధాన ఆలయంలోకి వెళ్లేందుకు చూడగా,రెండు ప్రధాన ద్వారాలకు వేసిన తాళాలు పగిలిపోయి ఉండటాన్ని గమనించి వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. లోపలికి వెళ్లి పరిశీలించగా, అక్కడ ఉంచిన ఒక చిన్న హుండీ కనిపించకుండా పోయింది. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో వెతకగా మండపం సమీపంలో ఆ హుండీని పగులగొట్టి ఖాళీగా పడేసినట్లు గుర్తించారు. అందులోని సుమారు రూ. 5,000/ నగదును దుండగులు దొంగిలించుకుపోయినట్లు అర్చకులు నిర్ధారించారు.

ఆలయంలో జరిగిన దొంగతనంపై ప్రధాన అర్చకుడు సత్యనారాయణ మూర్తి శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కే.నరేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించామని,ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# బక్రీద్ ఏర్పాట్లపై పోలీసుల తనిఖీలు

- మసీదులు, స్లాటర్ హౌస్‌ల పరిశీలన
- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : 1టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి



**పెద్దపల్లి బ్యూరో, మే 27 (డిడి9 వార్త):**

బక్రీద్ పండుగ నేపథ్యంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదులు, స్లాటర్ హౌస్‌లను వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి సంబంధిత వెటర్నరీ వైద్యుడు డాక్టర్ ప్రసాద్తో కలిసి పరిశీలించారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రం లేకుండా పశువులను వధించరాదని స్పష్టం చేశారు. వధ ప్రక్రియ సమయంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, చట్టపరమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.

# లక్ష్యం దిశగా 'గులాబీ' సభ్యత్వ నమోదు

- నియోజకవర్గం రాష్ట్రానికే మోడల్ కావాలి:పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి
- మహిళా,సోషల్ మీడియా ప్రతినిధులతో బూత్ కమిటీలు
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**రాజేంద్రనగర్,మే 27 డిడి 9 వార్త**

బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు స్థాయిలో మెంబర్‌షిప్ పూర్తి చేయాలని పార్టీ అబ్జర్వర్ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం శంషాబాద్ జోన్ కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తల విస్తృత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీ. కార్తీక్ రెడ్డి నేతృత్వంలో, ఎమ్మెల్యే పీ.సబితా ఇంద్రారెడ్డి సమన్వయంతో జరిగిన ఈ సమావేశానికి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ హక్కులకు,అభివృద్ధికి రక్షణ కవచంగా నిలబడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సూచించారు.

**పకడ్బందీగా బూత్ స్థాయి కమిటీలు:సబితమ్మ**

ఎమ్మెల్యే పీ.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి బూత్ పరిధిలో ఐదుగురితో కూడిన బలమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇద్దరు బూత్ ఇంచార్జీలతో పాటు ఒక మహిళా కార్యకర్త,ఒక సోషల్ మీడియా కోఆర్డినేటర్,ఒక సీనియర్ నాయకుడిని ఈ కమిటీలో నియమిస్తామన్నారు. డివిజన్ ఇంచార్జీలు, అనుబంధ ఎస్సీ,ఎస్టీ,బీసీ సెల్ అధ్యక్షులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.



**పారదర్శకంగా నమోదు జరగాలి:కార్తీక్ రెడ్డి**

బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీ. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో సుమారు 8.80 లక్షల ఓటర్లు ఉన్నారని,శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి గరిష్టంగా సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా,ఒక్క దొంగ సభ్యత్వం కూడా నమోదు కాకుండా అత్యంత పారదర్శకంగా పక్రియ కొనసాగాలన్నారు.సభ్యత్వ నమోదులో రాజేంద్రనగర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా నిలిచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమన్వయ సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు కొసమొల శ్రీను,కొలను ప్రదీప్ రెడ్డి,రూరల్ మున్సిపాలిటీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య,మాజీ జెడ్పీటీసీ బూరుకుంట సతీష్,పార్టీ ముఖ్య నాయకులు బి.ఎన్.మల్లేష్, దీపా,మహేశ్వరితో పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు,వార్డులకు చెందిన గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కబ్జాదారులు ఖబర్దార్ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

- రూ.4.18 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- టీచర్స్ కాలనీలో రోడ్లు, పద్మావతీ కాలనీ డ్రైనేజీ, మున్సిపల్ ప్రహరీ గోడల పనులకు శంకుస్థాపన

**పెద్దపల్లి బ్యూరో, మే 27 (డిడి9 వార్త):**

రామగుండం నగరాన్ని నివాసయోగ్యమైన నగరంగా, విద్యా-ఉపాధి కేంద్రంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. డీఎంఎఫ్‌టీఈ నిధులు రూ.4.18 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం టీచర్స్ కాలనీలో మేయర్ మహంకాళి స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు.

26, 2వ డివిజన్లలో సీసీ, బీటీ రోడ్లు, 48వ, 49వ డివిజన్ లోని డ్రైనేజీతో పాటు మున్సిపల్ కార్యాలయం ప్రహరీ గోడల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..., ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో రూ.400 కోట్ల నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. నగరంలో త్వరలో ఎనిమిది కొత్త ట్యాంకులు నిర్మించి 24 గంటల మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రతి వీధిలో రోడ్లు, యూజీడీ, మంచినీరు, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిధుల కొరతతో ఆగిపోయిన కోర్టు భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

ప్రభుత్వ భూములపై ఎలాంటి కబ్జాలను సహించబోమని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న రాజీవ్ రహదారి ప్రధాన రోడ్డు పక్కన గల భూమిలో హరిత త్రీ స్టార్ హోటల్ నిర్మిస్తామని తెలిపారు.

మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ..., టీచర్స్ కాలనీలో వరద సమస్యలు రాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాలువలను కుదించి నిర్మించిన ఆక్రమణలను తొలగించనున్నట్లు చెప్పారు. గతంలో ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని టీచర్స్ కాలనీ, కేసీఆర్ కాలనీ, ఆర్టీసీ కాలనీల్లో నాణ్యమైన రోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పద్మావతి కాలనీలో రోడ్ల కబ్జా సమస్యపై కాలనీ అధ్యక్షుడు నాగండ్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని కార్పొరేటర్ సాగి సంతోష్ రావు సభలో ప్రస్తావించారు.

రోడ్ల కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కబ్జాదారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, మునిసిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ, కార్పొరేటర్లు రేణికుంట్ల నిర్మల తిరుపతి, సాగి సంతోష్ రావు, దాసరి సాంబమూర్తి, వెంగళ బాపు, బాలసాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



